గిడుగు రామమూర్తి పంతులు జయంతి ఉత్సవం

Seminar on

## "తెలుగు భాషా విశిష్టత"

29th August, 2018





Dr. JV Chalapathi Rao, Head, Dept. of Telugu inviting the Guests



Prayer Song




Dr. V. Narayana Rao, Principal addressing the students



Speech by Dr. K. Naveen Kumar, Vice – Principal

# PAPER CLIPPINGS

## భాషా వికాసానికి గిడుగు సేవలు అపూర్వం

పాతబస్తీ, ఆగస్టు 29: తెలుగు భాషా వికాసానికి గిడుగు రామమూర్తి అందించిన సేవలు అపూర్వమని కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి నారాయణరావు అన్నారు. కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవ వేడుకలను బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ నారాయణరావు గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాతృభాషలో పట్టు కలిగిన వ్యక్తులే ఇతర భాషలలోనూ రాణించగలరన్నారు. తెలుగు భాష మరింత విస్తృతమవ్వటానికి, వాడుక భాషను మరింత పరిపుష్టం చేయటానికి గిడుగు రామమూర్తి అందించిన కృషిని నేటి తరం కొనసాగించాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె నవీన్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మాతృభాషపై పట్టు సాధించాలన్నారు. అటువంటి విద్యార్థులు మిగిలిన రంగాల్లోనూ అద్భుతమైన ప్రతిభను కనబరుస్తున్నారని వివరించారు. విభాగాధిపతి డాక్టర్ జెవి చలపతిరావు తెలుగు భాషా వికాసానికి సంబంధించిన అనేక అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగు వెలుగుకు గిడుగు కృషి అపూర్వం





కేబీఎన్‌లో గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వి.నారాయణరావు, గౌతమ్ హైస్కూల్‌లో సత్కారం పొందిన తెలుగు భాషాపండితులు

**వన్‌టౌన్, ఆగస్టు 29:** తెలుగు భాషా వికాసానికి గిడుగు రామమూర్తి అందించిన సేవలు అపూర్వమని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అన్నారు. కేబీఎన్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవ వేడుకలను బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ నారాయణరావు గిడుగు రామమూర్తి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాతృభాషలో పట్టుకలిగిన వ్యక్తులే ఇతర భాషల్లోనూ రాణించగలరన్నారు. తెలుగు భాష మరింత విస్తృతమవ్వటానికి, వాడుక భాషను మరింత పరిపుష్టిగా చేయడానికి గిడుగురామమూర్తి చేసిన కృషి, సేవలను నేటితరం కొనసాగించాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నవీన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మాతృభాషపై పట్టుసాధించాలన్నారు. విభాగాధిపతి డాక్టర్ జేవీ చలపతిరావు తెలుగు భాషా వికాసానికి సంబంధించిన అనేక అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**గౌతమ్ హైస్కూల్‌లో**

**చిట్టినగర్:** తెలుగు బాష కోసం గిడుగు వెంకట రామ్మూర్తి అందించిన సేవలు ఎనలేనివని గౌతమ్ హైస్కూల్ డైరెక్టర్ ఎస్.సూర్యారావు అన్నారు. చిట్టినగర్ గౌతమ్ హైస్కూల్ తెలుగు భాషాదినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషా పండితులను ఘనంగా సత్కరించారు. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన తెలుగు భాష, సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించేందుకు నేటి తరం బాధ్యత తీసుకోవాలని ఆయన అన్నారు. దేశ భాషలందు తెలుగు లెస్స అన్న కృష్ణదేవరాయల మాటలు ఆయన గుర్తు చేశారు. విద్యార్థులు తల్లివంటి తెలుగు భాష మరవకూడదన్నారు. మాతృభాషయిన తెలుగును ప్రతి ఒక్కరూ ప్రేమించాలన్నారు. పరబాష పరిమిత అవసరాలకు మాత్రమే ఉపయోగపడుతుందని, మాతృబాష మనిషికి ప్రాణతుల్యమైనదని ఆయన కొనియాడారు. విద్యార్థులు తెలుగు పరిరక్షణకు కృషి చేయాలని ఆయన సూచించారు. విద్యార్థులు నాటికలు, జాతీయ గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్‌చార్జితులసి, మధులత, ఉపాధ్యాయులు మోహన్, స్వప్న శ్రీకాంత్, లీలా ప్రియాంక, చలపతిరావు పాల్గొన్నారు.



నాటికను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఆంధ్రజ్యోతి Thu, 30 August 2018
epaper.andhrajyothy.com/c/31712262

## గిడుగు రామమూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

వన్‌టౌన్: తెలుగు భాషా వికాసానికి పాటుపడిన గిడుగు రామమూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.నారాయణరావు అన్నారు. ఆ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవ వేడుకలను బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ నారాయణరావు గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాతృభాషలో పట్టు కలిగిన వ్యక్తులే ఇతర భాషలలోనూ రాణించగలరన్నారు. తెలుగు భాష మరింత విస్తృతమవ్వటానికి, వాడుక భాషను మరింత పరిపుష్టం చేయటానికి గిడుగు రామమూర్తి అందించిన కృషిని నేటి తరం కొనసాగించాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.నవీన్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మాతృభాషపై పట్టు సాధించిన విద్యార్థులే మిగిలిన రంగాల్లోనూ అద్భుతమైన ప్రతిభను కనబరుస్తున్నారని వివరించారు. విభాగాధిపతి డాక్టర్ జే.వీ.చలపతిరావు తెలుగు భాషా వికాసానికి సంబంధించిన అనేక అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి Thu, 30 August 2018
epaper.sakshi.com/c/31712214

## గిడుగు రామమూర్తి పంతులు జయంతి ఉత్సవం

Seminar on

# "తెలుగు భాషా విశిష్టత"

29th August, 2018

తెలుగు విభాగం ఆగస్టు, 29న తెలుగు మాతృబాష దినోత్సవాన్ని నిర్వహించారు. ఆ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. నారాయణ రావు గారు ముఖ్య అతిధి గా వ్యవహరించారు తెలుగులో వాడుక భాషా ఉద్యమ పితామహుడు, **గిడుగు వెంకట రామమూర్తి** గ్రాంధికభాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుకభాషలోకి తీసుకు వచ్చి, నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్నీ, విలువనూ తెలియజెప్పిన మహనీయుడు గా కొనియాడారు. డా. నవీన్ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగు బాషా దినోత్సవం గా ఎందుకు జరుపుకుంటారో విద్యార్థులకు చక్కని సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి డా. జెవి చలపతి రావు, శ్రీ ఆర్ జితేంద్ర కుమార్ మరియు ఎస్. శివయ్య నాయక్, తెలుగు అధ్యాపకులు హాజరయ్యారు.